# లక్షల్లో సంపాదించవచ్చంటూ..




బంజారాహిల్స్, ఫిబ్రవరి 21: గూగుల్ టాస్క్‌లు పూర్తి చేస్తే.. లక్షల్లో డబ్బు సంపాదించవచ్చంటూ నమ్మించిన సైబర్ నేరగాళ్లు ఓ యువకుడిని బురిడీ కొట్టించారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నరేశ్‌కు ఈ నెల 15న గుర్తు తెలియని వ్యక్తులు వాట్సాప్ ద్వారా పరిచయమయ్యారు. టెలిగ్రామ్‌లో కొన్ని టాస్క్‌లు పూర్తిచేస్తే.. డబ్బులు సంపాదించవచ్చని నరేశ్‌ను నమ్మించారు. అలెగ్జాండ్రా పేరుతో టెలిగ్రామ్‌లో చాటింగ్ చేస్తూ.. కొన్ని టాస్క్‌లు ఇచ్చారు. ప్రారంభంలో కొన్ని డబ్బులు డిపాజిట్ చేయడం, టాస్కులు పూర్తిచేసిన వెంటనే కొంత డబ్బు తిరిగి ఇవ్వడంతో.. బాధితుడు ఎక్కువ మొత్తంలో డబ్బు డిపాజిట్ చేయడం ప్రారంభించాడు. మూడు రోజుల్లో సుమారు రూ.81 వేలు డిపాజిట్ చేశాడు. ఆ తర్వాత దుండగులు మరో మూడున్నర లక్షలు పంపించాలని, లేకుంటే ఇప్పటి వరకు పంపిన డబ్బులు మొత్తం పోతాయంటూ బెదిరించారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన నరేశ్ బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.






# ఆ ప్రకటనలు నమ్మొద్దు

## టిప్స్ పేరుతో వేసే వలలో చిక్కొద్దు
## సీఏ, న్యాయవాదులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్ల మోసాలు

సిటీబ్యూరో/జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): స్టాక్ మార్కెట్‌లో ఎక్కువ లాభాలు సంపాదించవచ్చని.. మేం చెప్పే గైడెన్స్‌ను అనుసరించి.. టిప్స్ ఫాలో అవుతే చాలు.. మీరు అనుకున్న లాభాలు ఇట్టే వచ్చేస్తాయంటూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలతో చాలా మంది బోల్తా పడుతున్నారు. టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో ఫ్రీ స్టాక్ మార్కెట్ టిప్స్ అంటూ ప్రకటిస్తుంటారు. అలాంటి ప్రకటనలు చూసి ఆకర్షితులయ్యే వారిని సైబర్‌నేరగాళ్లు ఈజీగా బుట్టలో వేసుకుంటున్నారు. ముందుగా బాధితులు పెట్టే తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభాలొచ్చాయంటూ స్వయంగా సైబర్‌నేరగాళ్లే తమ సొంత డబ్బును బాధితుల ఖాతాల్లో డిపాజిట్ చేస్తారు. మేము ట్రేడింగ్‌లో చెప్పిన టిప్స్ అనుసరించడం వల్లే మీకు భారీగా లాభాలొస్తున్నాయంటూ నమ్మిస్తుంటారు. ఆ తరువాత మీకు ప్రీమియం, వీఐపీ గ్రూప్‌లు ఉంటాయి.. మీరు అందులో చేరితో స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన మార్కెట్ అప్‌డేట్ ఎప్పటికప్పుడు ఉంటుందని, అధిక లాభాలు వచ్చే విధంగా ఉంటుందంటూ నమ్మిస్తుంటారు. ఒక వెబ్‌సైట్, యాప్‌లలో స్క్రీన్‌పై అధిక లాభాలు వస్తున్నట్లు చూపిస్తూ.. బాధితుల్లో మరింత ఆశ పుట్టిస్తూ పెట్టుబడులు పెట్టిస్తుంటారు. కొంతపెట్టుబడి పెట్టిన తరువాత మీకు లాభాలొచ్చాయంటూ నమ్మిస్తూ వాటిని డ్రా చేసుకోవడానికి పన్ను చెల్లించాలని చెబుతారు. ఆ తరువాత మీ ఖాతా బ్లాక్ అయ్యిందని, ఆ తరువాత మరో స్టెప్ ముందుకేస్తే ఇంకా లాభాలొస్తాయని.. రకరకాల కారణాలు చూపిస్తూ నిండుగా ముంచేస్తారు.



### సీఏలు, న్యాయవాదులు..

ఎక్కువగా చార్టెడ్ అకౌంట్స్, న్యాయవాదులే సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కుతున్నారు. ఇటీవల ఒక అడ్వకేట్ ఫేస్‌బుక్‌లో ఒక ప్రకటన చూశాడు. ఆ ప్రకటన చూసి ఆయన వారు చెప్పినట్లు చేశాడు. నకిలీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు చేస్తూ రూ. 85 లక్షలు పోగొట్టుకున్నాడు. మరో ఘటనలో చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కి రూ.91 లక్షలు పోగొట్టుకున్నాడు.


### వారి మాటలతో మోసపోవద్దు

**- జాయింట్ సీపీ, ఏవీ రంగనాథ్**

సోషల్‌మీడియాలో గుర్తుతెలియని వ్యక్తులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దు. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో కొత్త అప్లికేషన్లను వాడొద్దు. సెబీ వద్ద రిజిస్ట్రేషన్ అయిన అప్లికేషన్లను మాత్రమే ఉపయోగించాలి. వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు బదిలీ చేయవద్దు. డీమార్ట్ ఖాతా వివరాలు గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు. సోషల్‌మీడియా గ్రూప్‌లలో మేం బాగా సంపాదించాం.. ట్రేడింగ్‌లో భారీగా లాభాలు వచ్చాయంటూ గ్రూపులో చర్చించుకునే వారి మాటలను అసలు పట్టించుకోవద్దు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి వచ్చే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని, అత్యాశకు పోయి అప్పుల పాలు కావద్దు.

# టెలిగ్రామ్ అడ్డాగా సైబర్ నేరాలు!

## ఆశ పడితే అప్పుల పాలు
## కమీషన్‌కు కక్కుర్తి పడితే జైలే
## అలర్ట్ అంటున్న సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): టెలిగ్రామ్.. వాట్సాప్ అడ్డాగా బాధితులను, ఖాతాదారులను సైబర్‌నేరగాళ్లు ఎంచుకుంటున్నారు. ఇందులో కొన్ని సందర్భాల్లో బాధితులే బ్యాంకు ఖాతాలు సరఫరా చేసే కమీషన్ ఏజెంట్లుగా మారుతున్నారు. ప్రధాన సూత్రదారులకు ఇలాంటి కమీషన్ ఏజెంట్లతో ఫోన్ సంభాషణలు ఉండవు. కేవలం టెలిగ్రామ్, వాట్సాప్‌లలో చాటింగ్ చేసుకొని వివరాలను ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ సంభాషణలు ఎక్కడి నుంచి జరిగాయి.. ఎవరెవరు పాల్గొన్నారనే సమాచారాన్ని పూర్తిస్థాయిలో లభించదు. దీంతో ఈ యాప్‌ల నుంచి చాట్ చేస్తున్న సైబర్‌నేరగాళ్ల పూర్తి సమాచారాన్ని రాబట్టడం సైబర్‌క్రైమ్ పోలీసులకు కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే బ్యాంకు ఖాతాలే లక్ష్యంగా పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నది. బ్యాంకు ఖాతాలను కట్టడి చేయాలంటే.. ఆర్‌బీఐ జోక్యం చేసుకోవాల్సి ఉన్నదని ఇప్పటికే సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు నివేదిక తయారు చేశారు. ఈ నివేదిక ఆధారంగానే బ్యాంకు ఖాతాలను కట్టడి చేయడంపై సుదీర్ఘంగా బ్యాంకింగ్ అధికారులు, సైబర్‌క్రైమ్ పోలీసులు చర్చించనున్నారు.

### బాధితులే కమీషన్ ఏజెంట్లుగా!

పార్ట్‌టైమ్ ఉద్యోగులు కావాలంటూ మొదట వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ప్రకటనలు ఇవ్వడం.. వాటికి ఆకర్షితులైన వారితో చాట్ చేయడం, ఫోన్లో మాట్లాడి టెలిగ్రామ్ గ్రూప్‌లో చేర్చుతుంటారు. టెలిగ్రామ్ గ్రూప్‌లో ఉండే సైబర్‌నేరగాళ్లు.. బాధితులను మోసం చేసేందుకు ప్లాన్ చేసి, వారికి పార్ట్‌టైమ్ జాబ్ అంటూ ఆశ చూపి బుట్టలో వేస్తారు. మొదటి మీరు యూట్యూబ్ రివ్యూస్, సబ్‌స్క్రిప్షన్ చేయండి.. మేం ఓ క్లిక్‌కు రూ. 50 ఇస్తామంటూ నమ్మకం కుదిరిస్తారు. ఇందుకు బాధితులకు లాభాల పేరుతో కొంత డబ్బు కూడా పంపిస్తారు.ఆ తరువాత నమ్మిన వారితో వేలు, లక్షలు పెట్టుబడిగా పెట్టించి ముంచేస్తుంటారు.

### కమీషన్‌కు బ్యాంకు ఖాతాలు..

పెట్టుబడులపై మీకు నమ్మకం లేకపోతే.. మీ దగ్గర బ్యాంకు ఖాతా ఉంటే ఇవ్వండి.. మేం ఆ ఖాతాను ఉపయోగించుకుంటాం.. డిపాజిట్ అయిన డబ్బులో నుంచి 10 శాతం కమీషన్ ఇస్తాం.. మేమంతా లీగల్‌గా బిజినెస్ చేస్తున్నామంటూ.. బాధితులకు మాయ మాటలు చెప్పి నమ్మిస్తున్నారు. చాలామంది 10 శాతం కమీషన్ ఆశతో బ్యాంకు ఖాతాను సైబర్‌నేగాళ్లకు అందిస్తుంటారు. ఈ బ్యాంకు ఖాతాలను రెండు మూడు రోజులు ఉపయోగించి.. రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు లావాదేవీలు జరుపుతారు. అప్పటికే ఎవరో ఒకరు 1930కు ఫోన్ చేయడంతో ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అప్పటికే సైబర్‌నేరగాళ్లు ఈ ఖాతాలో డిపాజిట్ అయిన సొమ్మును వారి మరో ఖాతాకు బదిలీ చేస్తున్నారు. అత్యాశకు పోయి సైబర్‌నేరగాళ్లు వేసే వలకు చిక్కి మోసపోవద్దని, కమీషన్లకు కక్కుర్తిపడి మోసపోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.


# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BORE WELLS**



★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

**FINANCIAL SERVICES**


★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311538

**BUSINESS OFFER**

★ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. ఫోన్: 8464919899. NT-319733


★Wanted Distributors, Partners & Associates for Hyd., India's most trusted 153 Year Old Company looking for Expansion across Hyd. for NRI, VRs, Retired, HW, NBFC, Banking, MLM. Ph: 7989807514 / 8143650396. NT-319837

**OLD AGE HOME**



★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం|| వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

**TOURS & TRAVELS**



★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

★29/02 - రామేశ్వరం, అరుణాచలం 22 యా|| 10 రో||; ★16/03 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04 - కాశీలో 9 ని||; ★27/04 - అష్ట వినాయకులు; ★09/05 - భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★11/05 - ఆదికైలాష్, ఓం పార్వతీ యాత్ర 10 రో||; ★20/07 - బద్రి, కేదార్. భాస్కరరావు, 9848486847. NT-311575

**HOME TUTIONS**

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

**PLOT FOR SALE**



★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ ఫాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా|| గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

★ఈరోజే ఇల్లు కట్టుకోవచ్చు - కాటేజ్/గెస్ట్‌హౌస్ కొరకు 1 గజం: రూ. 3,000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్)కు 2 కి.మీ., యాదగిరిగుట్టకు 4 కి.మీ. ఇండ్ల మధ్యలో... లిమిటెడ్ ప్లాట్లు మాత్రమే. A.Pravalika, 9581478475. NT-319969

**HMDA PLOTS**

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ||డె|| Bank Loan. Ph: 9989032598. NT-319702

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8464919899. NT-319744

**LAND FOR SALE**

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కొడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

**MALIK SUZUKI HIRING**

| | |
|---|---|
| Service Advisors | 2 |
| Tele Callers | 3 |
| Sales Executives | 3 |
| Technicians | 4 |
| Drivers 4 Wheeler | 1 |

MALIK SUZUKI Tolichowki, Masabtank, Hyd. Ph: 8008910000, 8008920000, 8790563355.

**LAND FOR SALE**

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

**FLAT FOR SALE**



★నాచారం మాణిక్ చంద్ రోడ్‌లో 2BHK, 3BHK Flats అమ్మకమునకు కలవు. Ready to Occupy. Per Sq.Feet: 5,100/-. (Mobi): 8142750036, 9440792796. NT-311574

**HOUSE FOR SALE**



★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

**WANTED**




★టిఎస్‌ఆర్‌టిసి, దిల్‌సుఖ్‌నగర్ డిపోలో బుకింగ్ & డెలివరీ సెక్షన్ పురుషులు & స్త్రీలు ఇంటర్మీడియట్ పాస్ అయి ఉండవలెను. ఉదయం 10 నుంచి రాత్రి 7.00 వరకు. 13 వేలు జీతం. 9390192904. NT-319742

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

★సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313897-All

**టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్**

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

**సెక్యూరిటీ గార్డులు**

★BHEL, పటాన్ చెరువు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "సెక్యూరిటీ గార్డులు" కావలెను. పరిసర ప్రాంతాల వారికి అధిక ప్రాధాన్యత. మంచి జీతం ఇవ్వబడును. స్వామి: 9392143108 / 9652520827. NT-311582

**CHANGE OF NAME**

★SHOBHA MISTRY, W/o. Army No. 6498387A NK/ASH GOKUL MISTRY, Residing of House No. 6-8, Village: Nazrul Nagar, No. 5, Post: Easgaon, Police Station: Easgaon, Mandal: Kagaznagar, District: Kumrambheem Asifabad, Pin-504 296, Telangana. In Army Document My Name wrongly entered as SOBHA MISTRI both the Names SHOBHA MISTRY and the same persons and his Date of Birth is 08/06/1991, Affidavit No. 3816103, Dated 16/02/2024, attested by D Bhavani, Regn.No. 939, Telangana High Court. NT-525

★TALARI NIRMALA (Existing Name of Spouse as per Next of Kin), W/o. Ex.No. 1215890-H, Rank: W/o. Ex-Serviceman Late Talari Santh Prakash Rao, R/o. 9-2-287/5/2, Pensionpura, Langerhouse, Golconda, Hyd., T.S-08. In My Husband's Service Records, My Name mentioned as T.NIRMALA instead My Correct Name/Surname is TALARI NIRMALA for all Records purpose. NT-311618

**LOST**

★I, K.YESU RATHNAM, the owners of Residential Plot No. 110, Admeasuring 404 yards, Document #7938/2007. I have Lost the Original Sale Deed Document. If found, please Call: 88855-61615. H.No. 37-74/1, JJ Nagar, Neredmet, Malkajgiri, Telangana. NT-311583

★I, KOMPALLI SATISH, S/o. Kompalli Venkat Swamy, R/o. H.No. 12-8-312/1, Near AP Rice Store, Mettuguda, Secunderabad, Hyderabad-500 017, T.S. Passport vide bearing No. J2812866. That in My house when I was searching for My Passport, I noticed that My Passport was missing. If found, pls. Contact me: 9640444996. NT-319970

★I, CHILUVERU SRINIVAS, S/o. Late Govinda Rajulu, H.No. 4-7-91/6/A, Nagendra Nagar, St.No. 1, Hubsiguda, Hyderabad-500 076. I have Lost My Passport No. S026905, while I was traveling from LIG to RC Puram on My Office Work on Dated 16/2/2024. If found, please Call: 9912341161 / 7997991349. NT-319745

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205


# గంజాయి సరఫరా చేస్తున్న యువకులు అరెస్టు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 21: గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు యువకులను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య కథనం ప్రకా రం.. చిక్కడపల్లి పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి సరఫరా చేస్తున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చిక్కడపల్లి పోలీసులు నిఘా పెట్టి.. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా.. బాలానగర్‌కు చెందిన సయ్యద్ ఓమర్, అశోక్‌నగర్‌కు చెందిన ఆవుల సాయి తరుణ్, రాంనగర్‌కు చెందిన దాసరి శ్రీధర్ అని తేలింది. నిందితుల నుంచి 500 గ్రాముల గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

# యువకుడి ఆత్మహత్య

కొండాపూర్, ఫిబ్రవరి 21: యువకుడు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రహమత్ గుల్షన్‌నగర్‌లో నివాసి జశ్వంత్ (17) బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులకు తలుపులు మూసి కనిపించాయి. తలుపులు పగలగొట్టిన కుటుంబ సభ్యులు లోపలికి వెళ్లి చూడగా.. జశ్వంత్ ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించాడు. కిందికి దింపి సీపీఆర్ చేశారు. అప్పటికే జశ్వంత్ మృతి చెందినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆరోపణల్లో వాస్తవం లేదు

## టీవీ-5 ఉపాధ్యక్షులు సాంబశివరావు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 21 : పెట్రోల్ బంక్ లీజు విషయంలో తాను ఫోర్జరీ చేశానంటూ ఓ నిర్మాణ సంస్థ యజమానులు తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని టీవీ 5 ఉపాధ్యక్షులు సాంబశివరావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2018లో పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం సంధ్య కన్‌స్ట్రక్షన్ యజమానులు సంధ్య, శ్రీధర్‌లను సంప్రదించానని, వారికి సంబంధించిన స్థలాన్ని రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా బీసీసీఎల్ సంస్థకు సంబంధించిన బంక్‌ను లీజుకు తీసుకున్నానని తెలిపారు. ప్రస్తుతం తాను పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్నానని, ఇటీవల తాను సంతకాలు, ఫోర్జరీ పత్రాలతో లీజుకు తీసుకున్నానని, తమను సంప్రదించలేదన్న ఆరోపణలు చేశారన్నారు. చట్ట ప్రకారమే తాను లీజుకు తీసుకున్నానని, తాను వారి భూమిని కబ్జా చేశానంటూ, ఫోర్జరీ చేశానంటూ వారు చేసిన ఆరోపణలు సత్యదూరమన్నారు. దీనిపై తాను ఎలాంటి విచారణకైనా సిద్ధమన్నారు.



# జగజ్యోతి రిమాండ్

## ఆస్తులు బినామీలపై ఏసీబీ ఆరా

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 21(నమస్తే తెలంగాణ): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జగజ్యోతిని రిమాండ్‌కు ఆదేశిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి మహ్మద్ అఫ్రోజ్ అక్తర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారిగా జగజ్యోతి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్టు గుర్తించిన ఏసీబీ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టింది. ఆమె ఆరోగ్యం బాగులేకపోవడంతో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆమె ఆరోగ్యం మెరుగు పడటంతో బుధవారం సాయంత్రం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఏసీబీ అధికారులు ఆస్పత్రి నుంచి నేరుగా ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆమెకు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. ఇదిలా ఉండగా.. మరికొందరి బీనామీల పేర్లతో ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించి, వాటి వివరాలను సేకరిస్తున్నారు. ఆమె ఇంట్లో 3.6 కిలోల బంగారం, 65 లక్షల నగదు, వ్యవసాయ భూమి పత్రాలను అధికారులు జప్తు చేశారు. ఆమెను కస్టడీకి తీసుకొని, మరింత సమాచారం సేకరించేందుకు ఏసీబీ అధికారులు పిటిషన్‌ను సిద్ధం చేస్తున్నారు.

# అప్పు చెల్లించలేదని కత్తులతో వచ్చి..

అబిడ్స్, ఫిబ్రవరి 21 : తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని ఓ యువకుడిపై పాత మిత్రులు కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నిఖిల్, లడ్డు అలియాస్ వినోద్ గౌడ్, ఆకాశ్, దీపక్ సింగ్ పాత మిత్రులు. నిఖిల్ కొన్ని నెలల కిందట లడ్డు అలియాస్ వినోద్ గౌడ్ వద్ద రూ.80వేలు అప్పుగా తీసుకున్నాడు. అందులో రూ.60వేలు తిరిగి చెల్లించలేదు. మిగతా రూ.20వేలు ఇవ్వాలని లడ్డు కొన్ని రోజులుగా నిఖిల్‌ను నిలదీస్తున్నాడు. బుధవారం గంగాబౌలి దగ్గరకు నిఖిల్‌ను పిలిపించి లడ్డు అలియాస్ వినోద్ గౌడ్, ఆకాశ్, దీపక్ కలిసి డబ్బుల విషయంలో వాగ్వాదానికి దిగారు. లడ్డూ కోపంతో నిఖిల్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్ర గాయాలకు గురైన నిఖిల్‌ను మంగళ్‌హాట్ పోలీసులు ఉస్మానియా దవాఖానకు తరలించారు. దాడి చేసిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్యారేజ్‌లో ఉన్న బైకులను..

కవాడిగూడ, ఫిబ్రవరి 21: బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను బుధవారం దోమలగూడ పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. మహ్మద్ సమీర్(20), షేక్ అల్తాఫ్(20), మహ్మద్ ఒమేద్(42), శేఖర్ చింతకాయల (36) కలిసి దోమలగూడలోని ఏజీఎస్ బైక్ సర్వీస్ పాయింట్ అప్పర్ ట్యాంక్‌బండ్ గ్యారేజీ తాళాలు పగులగొట్టి బైకులను దొంగిలించారు. దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఐ ఎం.వరప్రసాద్, ఎస్ఐ శ్రీగిరి శ్రీకాంత్, క్రైం బృందం ఖలీల్, వంశీ, ఉదయ్ నిఘా పెట్టి.. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. దోమలగూడ పరిధిలో ఐదు బైకులను చోరీ చేసినట్లు అంగీకరించారు. చోరీ చేసిన వాహనాలను విడిభాగాలుగా చేసి స్క్రాప్‌గా విక్రయించే వారని, చోరీ సొత్తు విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని, నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.


**REPLAY TO CAUTION NOTICE Dt: 3I-01-2024 and 01-02-2024 PUBLISHED IN TELUGU NEWS PAPERS MEDCHAL DISTRICT**

The general Public hereby informed to reply through this reply notice on behalf of my clients 1) Mr. Taha Ahmed Khan S/o. Late GM Omer Khan 2) Smt. Fatheema Khan W/o. Mr. Taha Ahmed Khan, 3) Mrs.Aziza Begam, First wife of Mirza Mukkaram Ali Baig R/o. Omerbagh, Peddamangalaram Village, Moinabad Mandal, R.R.District, T.S. for the Caution Notice dt. 31- 01-2024 and 01-02-2024 issued in Daily News Paper on behalf of 1) Smt. Anees Begum W/o. Late Mirza Mukkaram Ali Baig 2) Smt. Masooma Ali Baig, 3) Mirza Feroz Ali Baig & 4) Mirza Nazaf Ali Baig along with Smt. Aziza Begum W/o. Late Mirza Mukkaram Ali Baig, Smt. Fatheema Khan, who are the legal heirs of Late Mirza Munawar Ali Baig are the absolute owners and pattadars in respect of the totally Agricultural Dry/wet Land admeasuring Ac. 76-31 Gts, covered in Sy. Nos. 132, 133, 140, 141 & 142, situated at Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri District, T.S. stating that the land to an extent of Ac. 31-20 Gts, were already settled in favour of Ranga Srinivas Goud, Ranga Rajaram, Ranga Venkateshwar and their family members vide alleged compromise affidavit dt. 06-08-2008 and another allegation that the land admeasuring Ac.45-11 Gts, forming part of equal shares among the family members of Late Mirza Beharam Ali Baig and Late Mirza Munawar Ali Baig transferred to an extent of Ac. 22-28 Gts, each and totally admeasuring the above said Ac. 45-11 Gts. in favour of Mr.R. Srinivas Goud and further alleged in the above Caution notice that the above said R. Srinivas Goud only authorized person to doing with the land admeasuring Ac. 45-11 Gts, and therefore no other person is entitle to deal with the is entitle to deal with the said lands. Further in the Said Caution Notice it is mentioned that my clients are obtaining the Signatures of Smt. Aziza Begum who is not sound state of mind and suffering with Age related health issues and also by forging the signatures of the above said persons are trying to create third party rights and the said Caution Notice was issued through their counsel Sri. M. Praneeth Advocate is totally false baseless hence denied the entire contents of the above said Caution Notice by my clients. In fact my client 1) being the authorized person on behalf of the above said legal heirs and pattadars by virtue of succession he is empowered through them to deal with the entire land admeasuring Ac. 76-31 Gts, situated at Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri District, T.S. further the General Public is hereby informed that the above Caution Notice is based on fictitious grounds and the same is published at the instance of Mr. Ranga Srinivas Goud S/o. Late Ranga Rajaram without holding any lawful entitlement. My client Mr. Taha Ahmed Khan further states that your client executed into an Agreement of Sale in 2022 along with my client and received a good client. Hence my clients are initiating appropriate civil and criminal legal action against the above said Mr. R. Ranga Srinivas Goud for causing the defamatory allegations including the forgery allegations against my clients in appropriate court of law, and further the General Public hereby informed through this reply notice that my clients are the competent persons to deal with the above said entire land being the authorized persons of the above said LRS of Late Mirza Behram Ali Baig and Late Mirza Mukkaram Ali Baig. As per demand of your client to return the advance amount and close the deal with the LRS, my client will return all your amounts paid against the part of land out of total extent lands in Survey No.132, 33, 140, 141 and 142 by selling the schedule land to some other third parties. It is advise to your client that return all original payments receipts which was given to Mr. R Srinivas Goud by our client and our client ready to return your amount with @ 2% interest. And further my clients are the only competent persons to enter into any type of dealings in respect of the above lands on behalf of the above said LRS of Original Pattadars being the successors and further it is informed the public that there is no Hon'ble Court orders against my clients for the above acts of my clients on behalf of the above said LRS are granted or pending. It is further informed that, several Hon'ble Court orders including the Revenue authority orders are subsisting against the above said Ranga Srinivas Goud S/o. Late Rajaram and his family members and several civil and revenue cases including criminal cases are pending before competent authorities including the Hon'ble High Court of Telangana, Writ Petition No.21446/2023.

All the pass books are in Court stay till the pending of the writ petition No.21446/2023 any construction or any transfer of land on third party names will be illegal and on which civil and criminal cases will be filed against the seller and purchaser.

Sd/- Taha Ahmed Khan
G.P.A. Holder

**Sd/- R.V. PATHAN**
**MOHAMMED MASOOD ALI,** Advocates
D.No. 23-1-704,1st Floor,
Opp: Charminar Bus Stop,
Charminar, Hyderabad. Cell: 7702412404